


తప్పని నిరీక్షణ

- కొలువుల క్రమబద్ధీకరణ కోసం 19 ఏళ్లుగా ఎదురుచూపు
- డీఎస్సీ కోసం మరో 50 మంది కేటీపీపీ నిర్వాసితుల వేడుకోలు
- భూ నిర్వాసితులందరికీ ఉద్యోగాలంటూ మాట తప్పిన జెన్కో!
- సగం మందికి ఇచ్చి చేతులు దులుపుకున్న సంస్థ
- 98కటాఫ్ జీవోతో అన్యాయం జరుగుతోందంటున్న బాధితులు
- అరకొర వేతనాలతో బతుకుతున్నామని ఆవేదన

భూపాలపల్లి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ క్రమబద్ధీకరణ, భద్రత కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) నిర్వాసితులకు ప్రశ్నార్థకంగా మారింది. 19 ఏళ్ల క్రితం భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లో నిర్మించిన 1100 మెగావాట్ల ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితు లు సతమతమవుతున్నారు. శాశ్వత ఉద్యోగాలు క ల్పించాలంటూ అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. మొక్కుబడిగా కొంతమందిని విధు ల్లోకి తీసుకున్నా చాలా మందికి ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులుగా మాత్రమే అవకాశమొచ్చిందని తెలుస్తోంది. దీంతో చాలీచాలని వేతనాలపై పని చేయించుకుంటు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామన్న హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అదీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు నిర్వాసిత కుటుంబాల నుంచి ఉద్యోగాల్లోకి తీసుకున్నా వారికి 2016లో కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 98 కటాఫ్ జీవో కారణంగా కేవలం సంస్థ ఇచ్చిన సంఖ్యలో సగం మందికి మాత్ర మే ఉద్యోగాలు రెగ్యులరైజ్ కాగా, మిగతా 50శాతం మంది అర్హిజన్లకు అన్యాయం జరుగుతోందని అంటున్నారు. అలాగే ఇంకా 50 నుంచి 60మంది నిర్వాసితులకు ఇంతవరకు ఎలాంటి ఉపాధి కల్పించలేదు. వారి కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలివ్వాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఇదిలా ఉంటే గత ఏడాది భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న 346 మంది భూ నిర్వా సితులను ఒకేసారి రెగ్యులరైజ్ చేయగా, అదే నిబంధన తమకు వర్తింపజేయాలంటూ నిర్వాసితులు ప్రభుత్వానికి ప లుమార్లు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా స మస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినా ఇంత వరకు అది ఆచరణకు నోచుకోలేదని చెబుతున్నారు. నిర్వాసితులకు ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే నేరుగా నియమ కాలు జరపడంతో అదే తరహాలో తమను కూడా రె గ్యులర్ చేయడంతోపాటు మిగిలిన బాధితులకు ఉ ద్యోగాలు కల్పించాలంటూ మరోసారి ఆందోళనకు సి ద్ధమవుతున్నారు. గతంలో జరిగిన నియామకాల సం దర్భంగా కేటీపీపీలో జరిగిన కొన్ని అవకతవకల వల్ల చాలామందికి ఉద్యోగాలు రెగ్యులరైజ్ కాలేదని, దీనిపై కూడా విచారణ చేపట్టాలని అంటున్నారు.

ఇప్పటి వరకు..

ఈ పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం 2006లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గణపురం మండలంలోని చెల్పూరు, దుబ్బపల్లి, మహబూబ్‌పల్లి, గొర్లవేడు గ్రామాల పరిధిలో మొత్తం 975ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించారు. అప్పట్లో ఒక్కోచోట ఒక్కో రకంగా ఎకరాకు రూ.3 లక్షల వరకు పరిహారం చెల్లించడంతో పాటు భూములు కోల్పోయిన ప్రతీ కుటుంబంలో అర్హతలను బట్టి ఒకరికి ఉపాధిని కల్పిస్తామని అప్పటి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ జైన్ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో 2008జూలైలో 500 మెగావాట్లు, 2015లో మరో 600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణాలను పూర్తి చేశారు. 2010లో మొదటి దశ ఉత్పత్తి ప్రారంభం కాగా, 2011-12లో జిల్లా సెలక్షన్ కమిటీ సమావేశమై భూ నిర్వాసితులకు ఎలాంటి పరీక్షలు లేకుండా నేరుగా నియమాకాలను చేపట్టింది. అప్పట్లో మొత్తం 450పోస్టులకు 226 మంది నిర్వాసిత కుటుంబాల వారికి జూనియర్ ప్లాంట్ అటెండన్స్(జేపీఏ)గా ఉద్యోగాల్లోకి తీసుకుంది. ఆ తర్వాత 2015లో మరోసారి డీఎస్సీ ప్రకటించి నిర్వాసితుల్లో డిగ్రీ అర్హత కలిగిన వారికి మొత్తం 52 ఉద్యోగాలు ఇవ్వగా ఇందులో జూనియర్ అసిస్టెంట్లుగా 26 మందికి, జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్లుగా 13 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అయితే.. ఇందులో జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగాల్లో చేరిన వారికి ఎలాంటి ప్రమోషన్ చానల్ లేకపోవడంతో దొడ్డిదారిన అధికారుల అండదండలతో కొంతమంది కన్వర్షన్, డైవర్షన్ ఆప్షన్లను ఎంచుకొని జూనియర్ అసిస్టెంట్లుగా ఇతర విభాగాలకు మారారు. దీంతో రొటీన్‌గా జరగాల్సిన నియమాల ప్రక్రియకు బ్రేక్ పడింది. దీని వెనుక సంస్థకు చెందిన పలువురు ఉద్యోగులు చక్రం తిప్పారనే ఆరోపణలున్నాయి.

మరో డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్

కేటీపీపీలో రెండో దశ 600 మెగావాట్లలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయడం కోసం మరోసారి జిల్లా సెలక్షన్ కమిటీ నిర్వహించా లనే డిమాండ్ నిర్వాసిత కుటుంబాల నుంచి వినిపి స్తోంది. స్టేజ్-2లో జూనియర్ ప్లాంట్ అటెండెంట్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉన్నా సంస్థ అంతర్గతంగా సర్దుబాట్లకు కుట్ర పన్నుతోందని నిర్వాసితుల ఆరో పణ. ముఖ్యంగా ఇతర విభాగాల్లో పనిచేసే ఉద్యోగు లను డైవర్ట్, కన్వర్షన్ చేయడం లాంటి చర్యలకు పా ల్పడుతోందని తెలుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ ప్ర భుత్వం ఇచ్చిన కటాఫ్ కారణంగా అప్పటికే విధుల్లో ఉన్నప్పటికీ మూడు రోజులు తేడా ఉందన్న నెపం తో తమకు అన్యాయం చేశారని, 122 ఖాళీలను భర్తీ చేయకుండా కొత్త ఎత్తుగడలకు దిగుతున్నారని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాలాజీ కేటీపీపీ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ కింద ప నిచేస్తూ ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నామని అంటున్నారు. అలాగే భూములు కోల్పోయి ఉద్యోగం రాక మరో 50మంది నిర్వాసితులు 19ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. అంతిమంగా ఖాళీగా ఉన్న ఈ 127 పోస్టుల్లో తమను సర్దుబాటు చేయడానికి మరో సారి సెలక్షన్ కమిటీ నిర్వహించాలని ఇటీవల కలెక్టర్ రాహుల్ శర్మకు, ఎమ్మెల్యే గండ్రతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరారు.




సభ స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రులు, ప్రముఖులు

'గులాబీ' పండుగకు..

- రజతోత్సవ సభకు ముస్తాబవుతున్న ఎల్కతుర్తి
- 27న సభ.. నిర్వహణకు 1500ఎకరాల భూసేకరణ
- ఉమ్మడి వరంగల్ నేతలకు సభ బాధ్యతలు
- శాటిలైట్ ద్వారా పనులు పర్యవేక్షిస్తున్న అధినేత కేసీఆర్

7


ఎల్కతుర్తి శివారులో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ముస్తాబవుతున్న సభ స్థలం

ఎలుగుబంటిని కోసిన కేసులో ఒకరి అరెస్టు


నిందితుడి అరెస్టు చూపిస్తున్న పెగడపల్లి ఫారెస్టు రేంజి అధికారులు

మహాముత్తారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మండ లం యత్నారం గ్రామ సమీ ప అడవిలో మూడు రోజుల క్రితం ఎలుగుబంటి మృతి చెందగా దాని మాంసాన్ని కోసుకుతున్న కేసులో పెగడ పల్లి రేంజి ఫారెస్టు అధికా రులు అదే గ్రామానికి చెం దిన వాంకుడోత్ మంగునా యక్ అనే వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎలుగుబంటి గ్రామ సమీప అడవిలో మృతి చెందగా, అది చూసిన మంగు నాయక్ దాని మాంసాన్ని కోసి ఇంటికి తెచ్చుకున్నాడని రేంజర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. గతంలో వన్యప్రాణుల వేట కేసులో నిందితుడుగా ఉండటంతో అను మానంతో అతడిని అదపులోకి తీసుకొని విచారించామన్నారు. మృతి చెందిన ఎలుగుబంటి మాంసాన్ని కోసి తెచ్చుకున్నట్లు అతడు అంగీకరించాడని తెలిపా రు. దీంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు. పోలీసులు అరె స్టు చూపుతున్న సమయంలో రేంజి కార్యాలయం వద్ద నిందితుడు మంగునా యక్ మీడియాతో మాట్లాడుతూ తాను నేరం చేయలేదని, తనను ఈ కేసులో అనవసరంగా అధికారులు ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.

జూన్ చివరి కల్లా 'చిన్న కాళేశ్వరం' నీరు

- ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణగౌడ్


రికార్డులను పరిశీలించి ఇంజనీర్లతో మాట్లాడుతున్న ఎస్ఈ

కాటారం, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా జూన్ 30లోగా వెట్ రన్ పూర్తి చేసి స్టేజ్-2 పంప్‌హౌస్ వరకు సాగు నీందించేలా చర్యలు చేపడతామని ఇరిగేషన్ ఎస్ఈ ఎస్ సత్యనారాయణ గౌడ్ అన్నారు. బుధవారం స్టేజ్-2 పంప్‌హౌస్ కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ స్థితిగతుల వివరాలు పరిశీలించారు. రికార్డులు పరిశీలించి ఈఈ యాదగిరి, డీఈఈలు ఉపేందర్, సూర్యప్రకాష్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ స్టేజ్-1 పంప్‌హౌస్ సమీపంలో చేపట్టిన హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు చేపడుతామన్నారు. స్టేజ్-1 పంప్‌హౌస్ నుంచి మొదటగా ఎర్రచెరువు, మందిరం చెరువు, స్టేజ్-2 పంప్‌హౌస్ వరకు నీరందించడానికి పనులు జరుగుతున్నాయన్నారు. గారెపల్లి నూతన రిజర్వాయర్ పనులు పూర్తిస్థాయిలో చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకన్న, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

నూతన రెవెన్యూ చట్టంపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ రాహుల్‌శర్మ


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): నూతన భూ భారతి రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. రెవెన్యూ సిబ్బందితో ఆయన కలెక్టరేట్‌లో బుధవారం సమావేశమయ్యారు. భూభారతి చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అవగాహన సదస్సులకు ప్రజలు పెద్ద ఎత్తున వచ్చేలా ప్రచారం చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగికీ నూతన చట్టంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో భూభారతి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. భూభారతి చట్టం విధివిధానాలకు ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు. అవగాహన సదస్సుల్లో నూతన చట్టం ఏర్పాటు ఆవశ్యకత, చట్టం ఏవిధంగా అమలు అవుతుందో స్పష్టంగా వివరించాలన్నారు. భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సుల షెడ్యూల్ ఇదే

జిల్లాలోని 12 మండలాల్లో నూతన భూ భారతి రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. గురువారం నుంచి సదస్సులు నిర్వహించనున్నారు. ఈనెల 30 వరకు ఇవి కొనసాగనున్నాయి. ఈనెల 17న గణపురం రైతువేదిక, 19న కాటారం రైతువేదిక, ఈనెల 21న మంజూర్‌నగర్‌లోని ఏఎస్ఆర్ గార్డెన్, 22న చిట్యాల రైతువేదిక, 23న మహదేవపూర్ రైతువేదిక, పలిమెల ప్రాథమిక పాఠశాల, 24న బోర్లగూడెం రైతువేదిక, 25న రేగొండ, చిన్నకోడేపాకల్లోని రైతు వేదిక, 26న కొయ్యూరు రైతువేదిక, 28న మొగుళ్లపల్లి రైతువేదిక, టేకుమట్ల మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులను ఏర్పాటుచేస్తున్నారు.

'ఇందిరమ్మ' లబ్ధిదారుల ఎంపికలో పాదర్శకత పాటించాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేపట్టాల అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గృహనిర్మాణ శాఖ, డీఆర్డీవో, మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించిన ఆచప ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల విచారణ ప్రక్రియపై సమీక్షించారు. అర్హులైన వారికి ఇళ్ల కేటాయించడంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు 51,723 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈనెల 21 వరకు ప్రాథమిక విచారణ పూర్తిచేసి జాబితాను తిరిగి గెజిటెడ్ అధికారి ద్వారా సూపర్‌చెక్ నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో నరేష్, గృహనిర్మాణశాఖ పీడీ లోకిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి బంద్.. కనిపించని భూభారతి



మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ధరణి వెబ్‌సై ట్ ఎట్టకేలకు బంద్ అయ్యింది. కొత్తగా భూభారతి (ఆర్‌వోఆర్) వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చింది. అయినా ప్రముఖ సెర్చ్ ఇంజన్ గూగుల్, యాహూలో అది కనిపించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల్లో భూభారతి సైట్ ఓపెన్ అవుతున్నప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాలేదు. దీనిపై మహదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్‌ను వివరణ కోరగా భూభారతి (ఆర్‌వోఆర్) చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈనెల 23న స్థానిక రైతువేదికలో కలెక్టర్ రాహుల్ శర్మ, జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్‌తో పాటు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లతో ప్రత్యేక అవగాహన సదస్సు ఉంటుందని చెప్పారు. ధరణిలో పరిష్కారం కాని సమస్యలకు భూభారతిలో ఎలాంటి పరిష్కారం దొరుకుతుంది? తహసీల్దార్, ఆపై కార్యాలయాల్లో రిజెక్టు అయిన దరఖాస్తులను అప్పీల్ చేసుకునే విధానం ఏమిటి? తదితర అంశాలపై పూర్తిస్థాయిలో వివరిస్తామన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు, ఇతర కార్యకలాపాలు భూభారతి పోర్టల్‌లోనే కొనసాగుతున్నాయని, త్వరలోనే పూర్తి సేవలందుతాయని అన్నారు. రైతువేదికలో జరిగే అవగాహన సదస్సుకు ప్రజలంతా హాజరైతే కొత్తచట్టంపై పూర్తి అవగాహన వస్తుందని చెప్పారు.

గంజాయి విక్రేతల అరెస్టు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): జల్సాలకు అలవాటు పడిన ముగ్గురు యువకులు అక్రమ మార్గమే డబ్బు సంపాదనకు సులువని భావించి గంజాయి విక్రయాలపై కన్నేశారు. గత కొంతకాలంగా ఈ వ్యాపారాన్ని ఎంచుకొని చలామణి అవుతున్న ముగ్గురిని గణపురం పోలీసులు ఆటకట్టించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు వారి వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి మండలంలోనిగుర్రంపేట గ్రామానికి చెందిన ఆరెల్లి అఖిల్, గణపురం మండలం చెల్పూరుకు చెందిన ఆముదాల కార్తీక్, నడికుడ మండలం వరికోల్ గ్రామానిక చెందిన ముస్కే రోహిత్ అనే ముగ్గురు యువకులు స్నేహితులు. వీరి జల్సాలకు డబ్బులు సంపాదించాలనే ఆశతో కొంతకాలంగా ఒడిశా రాష్ట్రంలోని కొండ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి జిల్లాకు తీసుకొచ్చేవారు. దానిని గణపురం, భూపాలపల్లి పరిసరాల్లో ఎక్కువ ధరకు విక్రయాలు జరిపేవారు. ఈ క్రమంలో మంగళవారం గణపురం రవినగర్ గ్రామ శివారులో ఆ ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో గణపురం ఎస్సై అశోక్ వారిని అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద రూ.5,60,500 విలువ గల 11 కిలోల 210 గ్రాముల గంజాయి పట్టుబడింది. దీంతో వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో చిట్యాల సీఐ మల్లేష్, సీసీఎస్ సీఐ వెంకటేశ్వర్లు, గణపురం ఎస్సై అశోక్, సీసీఎస్ ఎస్సై భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్‌రావు

కొత్త లేబర్ కోడ్స్‌ను విరమించుకోవాలి

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): కొత్తలేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి గెస్టుహౌజ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తలేబర్ కోడ్స్ వల్ల సింగరేణి కార్మికులు అనేక తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 12 గంటల వరకు కార్మికలతో పని చేయించుకునే అవకాశం యాజమాన్యానికి కల్పించడం సరికాదన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సింగరేణి కార్మికులు ప్రధానంగా 14 హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింగరావు, కమిటీ సభ్యులు కుంట ప్రవీణ్‌కుమార్, భూపాలపల్లి ఏరియా నాయకులు కంపెట రాజయ్య, తోట రమేష్, శివరాంరెడ్డి, పర్సవినేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి


చిట్యాల మండలం కైలాపూర్ శివారులో నేలకొరిగిన వరి పంట

ఈదురుగాలులు, వడగళ్ల వర్షం

నష్టపోయిన రైతాంగం

చిట్యాల, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): వడగళ్లు, అకాల వర్షంతో రైతులకు అపార నష్టం వాటిలింది. వారంలో రెండుసార్లు వడగళ్లవాన రావడంతో మండల వ్యాప్తంగా అరటి, బొప్పాయి తోటలతో పాటు మొక్కజొన్న, వరి పంటలు నేలమట్టమయ్యాయి. లక్షల్లో పెట్టుబడితో వ్యవసాయం చేస్తే పంట దిగుబడి చేతికందే సమయంలో వడగళ్లతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 8న రాత్రి వడగళ్ల వానతో కొంతమేర పంటలు దెబ్బతిన్నాయి. తాజాగా మంగళవారం రాత్రి ఈదురుగాల్పులు, వడగళ్ల వానతో మండలంలోని రామచంద్రాపురం, చిట్యాల, నవాబుపేట, గిద్దెముత్తారం, జడల్‌పేట, చల్లగరిగ, నైన్‌పాక, వెంచరామి శివారుల్లో పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు 80 ఎకరాల్లో అరటిపంట, 20 ఎకరాల బొప్పాయి. 100 ఎకరాల వరి,, 200 ఎకరాల మొక్కజొన్న పంటలు

మిగతా 8వ పేజీలో...

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

» పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్(సీడీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించడానికి సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో అవసరమైన ప్రతి పాఠశాలలో సురక్షితమైన నీరు అందించడానికి సంస్థ ముందుకురావాలని అందుకు తమ సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్యాకు దీటుగా విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే మెస్‌చార్జీలు పెంచడం జరిగిందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతి పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో నర్సరీ, ఎల్.కే.జీ, ఏఐ విద్యా విధానం ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం చెర్లపాలెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చెవుల నర్సయ్య కుటుంబాన్ని, గోపాలగిరి గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన ఎనమాల సమీరా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, హమ్యానాయక్, పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, దేవేందర్ రెడ్డి, నాగిరెడ్డి, యాకూబ్ రెడ్డి, పులుగుజ్జ రామచంద్రు, మండల పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు

• ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



మహబూబాబాద్‌లో మహిళా పరిరక్షణ యాత్రకు స్వాగతం పలుకుతున్న ఐద్వా జిల్లా నేతలు

మహబూబాబాద్‌టౌన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మహిళలు తమ హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. మహనీయులు అంబేడ్కర్, పూలే జయంతులను పురస్కరించుకుని ఈనెల 14న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర బుధవారం సూర్యాపేట నుంచి మానుకోటకు చేరుకుంది. పట్టణ శివార్లలోని నర్సంపేట బైపాస్‌రోడ్డులో స్థానిక ఐద్వానేతలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ సగభాగం ఉన్న మహిళలను రాజ్యాంగంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కులు కల్పించినప్పటికి సమాజంలో అసమానత్వం కొనసాగుతుందని చెప్పారు. విద్యా, వైద్యం, ఉపాధి కల్పనలో ఇంకా స్త్రీలు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రాజ్యాంగం కల్పించి హక్కులను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలపై దాడులు జరుగుతున్న పాలకులు నోరుమెదపడం లేదని విమర్శించారు. మహనీయులు అంబేడ్కర్, పూలే స్ఫూర్తితో మహిళల హక్కుల కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాడిపెల్లి ప్రమీల, కందునూరి కవిత, చాగంటి భాగ్యమ్మ, రమాదేవి, సత్యవతి, నాగమణి, సావిత్ర, మమత, రమ, శైలజ, స్వరూప, కేవీపీఎస్ నేతలు చీపిరి యాకయ్య, దుడ్డెల రాంమూర్తి, మధు, జ్యోతి, వెంకన్న, కొండల్ పాల్గొన్నారు.

బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదు

» వక్ఫ్‌బోర్డును సవరణ చేసే అవకాశం ఉంది

» మాజీ ఎంపీ సీతారాంనాయక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అజ్మీర సీతారాంనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముస్లింలకు వ్యతిరేకం కాదని, వక్ఫ్‌బోర్డును సవరణ చేసే అవకాశం ఉందని మాజీ ఎంపీ, ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీలను కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ఈనెల 3న పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని, మళ్లీ దానిని సవరించే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 39 లక్షల ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములు ఉన్నాయని, సుమారు వాటి విలువ రూ.8.72 లక్షల కోట్లు ఉంటుందన్నారు. పేద ముస్లింలకు ఆ ఆస్తి చెందాలనే ఉద్దేశంతోనే ప్రధాని మోదీ వక్ఫ్‌బోర్డును తీసుకువచ్చినట్లు చెప్పారు. సుప్రీంకోర్టులో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కేసులు వేశారని, త్వరలోనే అనుకూలంగా తీర్పు వెలువడే అవకాశం ఉందన్నారు. పేద ముస్లింలు స్వాగతిస్తుంటే.. ఆ భూములను కాజేయాలనుకున్న ముస్లింలు మాత్రం వక్ఫ్‌బోర్డును వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు బిల్లును అమలు చేస్తారా.. లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోదీపై విమర్శలు చేయడం కాదని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నప్పటికి ఇంకా పూర్తిస్థాయిలో మంత్రివర్గ విస్తరణ చేపట్టకపోవడంతో ఆయా శాఖల పనులు పెండింగ్ ఉన్నాయని సీతారాంనాయక్ పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఉద్యమకారులను, ఉద్యోగులను, గిరిజనులను, మైనార్టీలతో పాలు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క్యాచువల్ శ్యాంసుందర్‌శర్మ, పట్టణాధ్యక్షుడు వెన్నమల్ల అజయ్, చీకటి మహేష్‌గౌడ్, గడ్డం అశోక్, మోసంగి మురళి, పల్లె సందీప్, ప్రేమ్‌రాయుడు, ఇందుభారతి, వెన్నమల్ల సందీప్, సుధాకర్, బాలు నాయక్, శ్యామ్, తుంపిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు జిల్లా కన్వీనర్‌గా మోసంగి మురళి

వక్ఫ్‌బోర్డుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కమిటీని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా మహబూబాబాద్ పట్టణానికి చెందిన మోసంగి మురళిని నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు తెలిపారు. కోకన్వీనర్లుగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన న్యాయవాది తుంపిళ్ల శ్రీనివాస్, డోర్నకల్‌కు చెందిన కాపరబోయిన సత్యనారాయణ, మహబూబాబాద్‌కు చెందిన ఎండి. ముస్తఫాలను నియమించారు. ఈనెల 13 నుంచి 25వరకు జరిగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 19న జిల్లా కేంద్రంలో సెమినార్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథులుగా అజ్మీర సీతారాం నాయక్, హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక హాజరు కానున్నట్లు చెప్పారు.

పాఠాలు బోధిస్తూనే ఉపాధ్యాయుడి అస్వస్థత

మరిపెడ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : పాఠాలు బోధిస్తూనే మండలంలోని ఎల్లంపేట హైస్కూల్‌కు చెందిన టీచర్ వెంకటేశ్ బుధవారం ఉన్నట్టుండి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఈ విషయాన్ని గుర్తించిన సహచర టీచర్లు, విద్యార్థులు 108 సహాయంతో మరిపెడ పీహెచ్‌సీకి తరలించారు. లోబీపీ షుగర్ లెవల్ పూర్తిగా పడిపోయాయని గుర్తించి స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ రవి సత్వరం వైద్య చికిత్సలు జరిపి స్పృహలోకి తెచ్చారు. తేరుకున్న ఆ ఉపాధ్యాయుడిని వెంటనే 108 వాహనం ద్వారా జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేశారు. డాక్టర్ రవిని పలువురు ప్రశంసించారు. సూపరింటెండెంట్ విజయలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్ చైతన్య పావని, మమత, హస్సీనా, ల్యాబ్ టెక్నిషయన్ అనిత, ఫార్మసిస్ట్ సేవ్యా డాక్టర్‌కు సహాయకులుగా ఉన్నారు.



టీచర్‌కు మరిపెడ పీహెచ్‌సీలో వైద్యచికిత్స చేస్తున్న డాక్టర్ రవి



రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పొదెం వీరయ్య

రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం

» రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య

మంగపేట, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లూరు మొట్లగూడెం గ్రామానికి చెందిన గిరిజన రైతు యాలం నర్సింహరావు వడగాళ్ల వానకు పంట నష్టపోయి చేసిన అప్పులు తీర్చలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. ఆయన కుటుంబాన్ని రాష్ట్ర అటవి అభివృద్ధి చైర్మన్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయంఅందించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఆదుకుంటుందని అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం పలుగ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ కార్యకర్తల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల చెరుపల్లి మాజీ సర్పంచ్ జనుగాం రామచందర్‌రావు మాతృమూర్తి అనసూయాదేవి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీటీసీ మాజీ సభ్యుడు అమిలి చంద్రం, తాటి కృష్ణ, కుడుముల లక్ష్మీనారాయణ, కొమరం రామ్మూర్తి, దళిత, బహుజన సంఘాల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, నూతలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్, గడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం... కంఠాయపాలెం గ్రామానికి చెందిన పల్లె యాకన్న కల్లుగీస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరి గానే బుధవారం తాటివనంలో కల్లు గీయడానికి తాటి చెట్టు పైకి ఎక్కిన యాకయ్య ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. హుటాహుటిన హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి రెండు కాళ్లు విరగడంతో పాటు వెన్నుముకకు తీవ్ర గాయమైనట్లు తెలిపారు.



గాయపడిన యాకయ్య

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

• రూ.5లక్షల నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ట్రేడర్స్‌లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు, అతని వద్ద నుంచి రూ.5లక్షల నగదు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు మానుకోట డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 8న కేసముద్రం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ట్రేడర్స్‌లో నెల్లికుదురు మండలం రత్తిరాంతండాకు చెందిన గుగులోతు నవీన్‌ను బోడమంచ సమీపంలో కేసముద్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అటుగా ద్విచక్రవాహనంపై వచ్చిన నవీన్‌ను తనిఖీ చేయగా అతని బ్యాగులో రూ.5 లక్షల నగదు, రెండు బంగారు అభరణాలు, ఒక వెండి బ్రాస్‌లేట్, సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అతన్ని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, సీసీఎస్ సీఐ హత్తిరాం, ఎస్సైలు తహేర్‌బాబా, మురళీధర్, కరుణాకర్, రాంచంద్రు, ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ అభినందించారు.

సమస్యల పరిష్కారానికి 'భూభారతి'

• కోర్టును ఆశ్రయించకుండా కొత్త చట్టం • నూతనంగా మరో 14 అంశాలు చేర్చిన ప్రభుత్వం • ములుగు కలెక్టర్ టీఎస్.దివాకర

ములుగు, ఏప్రిల్ 16(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ములుగు కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎంపికైన నేపథ్యంలో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ సమస్యలపై కోర్టును ఆశ్రయించకుండానే సమస్యలు పరిష్కారమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్(ఏ)ను ఏర్పాటు చేసిందన్నారు. భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉంటే ఆర్డీవో స్థాయి అధికారి, రూ.5 లక్షలకు పైగా ఉన్న భూసమస్యను కలెక్టర్ స్థాయి అధికారి పరిష్కారం చేసేలా సంస్కరణలు రూపొందించారని తెలిపారు. భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగొద్దని మరో 14 అంశాలను



మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్.దివాకర

పొందుపరిచిందని అన్నారు. చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను తీసుకుని భూభారతిని ఏర్పాటు చేశారన్నారు. భూ సమస్యపై దరఖాస్తు చేసుకున్న రోజు నుంచి సంవత్సరం లోపు పరిష్కారమవుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకుంటే టీపీఎల్‌ఏకు ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు.

ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించుకుని పట్టా చేసుకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ టీఎస్. దివాకర హెచ్చరించారు. సులభంగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏమాత్రం ఉండవన్నారు. పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని తీసుకుని అందులోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మే 1 నుంచి 31 వరకు పరిశీలించిన అనంతరం జూన్ 2న పట్టాలు అందజేస్తామన్నారు.

వసతిగృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి



రెడ్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ దేశీరాంనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): వచ్చే విద్యా సంవత్సరం లోపు అన్ని వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్ దేశీరాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయా ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నూతన విద్యా విధానంను మెరుగుపరిచేందుకు హెచ్ఎంలందరూ కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో ఉన్న మరమ్మతులు, పెయింటింగ్ లాంటి వాటిని సెలవుల్లో పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

27న సభను విజయవంతం చేయాలి

• బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రామదండులా కదిలిరావాలని బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం సంజయ్, శ్రీరాంసుధీర్, జ్ఞానేశ్వరచారి, ముజీపుద్దీన్, కృష్ణరెడ్డి, షర్ఫోద్దీన్, రాంమూర్తి, రవి, సతీష్, బీమా, బాలు, పటేల్, వీరన్న, భిక్షపతి, అనుదీప్, అనిల్, రాజు, కార్తీక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి'

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సూచనలు, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బుధవారం రాజీవ్ యువ వికాస పథకం, వేసవిలో తాగునీటి సరఫరా యాక్షన్ ప్లాన్‌పై మండల ప్రత్యేకాధికారులు సమావేశాలను నిర్వహించారు. మండలాల వారీగా పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి, నీటి సరఫరా అధికారులు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు, దరఖాస్తుల పరిశీలన తదితర అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ సూచనలు ప్రకారం అధికారులు వ్యవహరించాలని మండల ప్రత్యేకాధికారులు సూచించారు. వేసవి కాలంలో క్షేత్ర స్థాయిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని చెప్పారు. నీటి ఎద్దడి ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడ తాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మండల ప్రత్యేకాధికారులు జి.మరియన్న, నర్సింహామూర్తి, డాక్టర్ కిరణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, వేముల సురేష్, శ్రీనివాస్, వీరన్న, విజయనిర్మల పాల్గొన్నారు.



డోర్నకల్ మండలంలో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నర్సింహామూర్తి

పంటలకు పరిహారం ఇవ్వండి

• డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే వినతి



డిప్యూటీ సీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వడగళ్ల వానతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని డిప్యూటీ సీఎం చాంబర్‌లో ఆయన్ను ఎమ్మెల్యే బుధవార సాయంత్రం కలిసి వినతి పత్రం అందించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో వడగళ్ల వాన కురిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2110	1521
పల్లికాయ (సూక)	6300	5200
పల్లికాయ (పచ్చిది)	4150	3575
కందులు	6433	3022
పెసళ్లు	7410	3022
పత్తి	7325	5300
పసుపు (కాడి)	14209	10534
పసుపు (గోల)	13109	9700
తేజ మిర్చి	12200	9500
డిడి	-	-
వండర్‌హాట్	12000	10000
ఎల్లో మిర్చి	-	-
యూఎస్341	10800	9000
దేశీ	27000	18000
సింగిల్‌పట్టి	20500	20000
దీపిక	12000	10000
తాలు మిర్చి	5000	2500

- వరంగల్ వ్యవసాయం

అప్రమత్తతే ముద్దు..

• ఎండల వేళ అగ్నిప్రమాదాలకు అవకాశాలెక్కువ.. •

- నియంత్రణకు కృషి చేస్తున్న అగ్నిమాపక విభాగం
- ఈనెల 20వరకు వారోత్సవాల నిర్వహణ





అగ్ని ప్రమాదంలో మంటలు ఆర్పి వేస్తున్న అగ్నిమాపక సిబ్బంది (ఫైల్)

ప్రమాదానికి ప్రధాన కారణాలివే..

గ్రామీణ ప్రాంతాల్లో గడ్డివాములు నివాస గృహాలకు దగ్గరగా ఉండడం, సిగరెట్, బీడీలు తాగుతూ పూర్తిగా ఆర్పకుండా విసిరేయడంతో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఓవర్‌లోడ్ నాసిరకం విద్యుత్ ఉపకరణాలు వినియోగించిన దుకాణాలు, షాపింగ్‌మాళ్లు, బహుళ అంతస్తుల భవనాల్లో షార్ట్ సర్క్యూట్ జరుగుతుంది. వంటగదిలో గ్యాస్ లీకేజీ, గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాల వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

వర్ధన్నపేట, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరిగేందుకు ఆస్కారం ఉన్న సమయం. ఈ క్రమంలో 'సేవే మా కర్తవ్యం' అనే నినాదంతో విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అగ్నిప్రమాదాల నివారణకు కృషి చేస్తోంది. సాధారణ రోజుల కన్నా వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తుంటాయని, భారీగా ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం జరిగే అవకాశాలుంటాయన్న విషయాలను తెలియజేస్తూ ప్రజలను అప్రమత్తం చేసేలా ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా ఏప్రిల్ 14 నుంచి 20వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పట్టణాల్లో అగ్నిమాపక శాఖ కేంద్రాల ఆద్వర్యంలో వారం రోజుల పాటు కరపత్రాల పంపిణీ, ర్యాలీలు, ప్రధాన కూడళ్లలో మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. అలాగే విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

వార్షికోత్సవం ఎందుకంటే..

1944 ఏప్రిల్ 14న ముంబయిలో విక్టోరియా డాక్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవించి 66 మంది అగ్ని మాపక సిబ్బంది, సుమారు 800 మంది ప్రజలు మృతి చెందారు. వారి స్మారకార్థం జాతీయ అగ్ని మాపక దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది.

అగ్నిమాపక సిబ్బంది సేవలు



అగ్ని మాపక దళం కేవలం అగ్ని ప్రమాదాల నివారణకు మాత్రమే పని చేస్తుందని అనుకుంటాం... కానీ ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు, రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే దగ్గరలోని అగ్ని మాపక కేంద్రానికి సమాచారమిచ్చి సహాయాన్ని కోరవచ్చు.

విస్తృత అవగాహన కల్పిస్తున్నాం..



అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వారం పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తాం. ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలను వివరిస్తూనే ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలో వివరిస్తాం. వేసవిలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- చొల్లేటి జైపాల్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

షాపింగ్‌మాల్స్ ఆస్పత్రులు, విద్యాసంస్థల నిర్మాణాల్లో ఫైర్ అలారంతో పాటు స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. ఆటోమేటిక్ స్ప్రింకర్లను ఉపయోగించుకోవాలి. ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ ఉపకరణాలనే ఉపయోగించాలి. ప్రమాదాలను తప్పించుకునేందుకు వీలుగా బయటికి వెళ్లే మార్గాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలి.

వంటగదిలో గ్యాస్‌తో జాగ్రత్తలు

వంటింటి కింద, పైభాగంలో గాలి వెలుతురు ఉండేలా చూడాలి. చెడిపోయిన గ్యాస్ ట్యూబ్‌లను వాడొద్దు. ఐఎస్ఐ మార్కు ఉన్న వాటినే వాడాలి. గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్‌ను ఆపివేయాలి. వంటగదిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్లను ఉంచొద్దు.

వరంగల్ మిల్క్‌షెడ్‌కు మహర్దశ

- ప్రభుత్వ పరిశీలనలో డీపీఆర్.. త్వరలో ఆమోదం
- మిల్క్‌షెడ్ ఆదునీకరణతో లక్ష లీటర్ల పాల ఉత్పత్తి
- 25వేల మంది పాడి రైతులకు లబ్ధి

రూ.25 కోట్లతో విజయ డెయిరీ అభివృద్ధి



హనుమకొండ అలంకార్ జంక్షన్ వద్ద గల విజయ డెయిరీ వరంగల్ మిల్క్ షెడ్

హనుమకొండ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ అలంకార్ జంక్షన్‌లోని విజయ డెయిరీ వరంగల్ మిల్క్‌షెడ్‌కు త్వరలో మహర్దశ పట్టనున్నది. ఇన్నాళ్లు పలు సమస్యలు, సాంకేతికపరమైన ఇబ్బందులతో కూనారిల్లుతున్న ఈ మిల్క్‌షెడ్‌ను అభివృద్ధి చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. పరిమిత వనరుల దృష్ట్యా బహిరంగ మార్కెట్‌లో ప్రైవేటు డెయిరీలతో సమానంగా పోటీపడలేక సతమతమవుతున్న ఈ వరంగల్ పాల ఉత్పత్తి కేంద్రాన్ని అత్యాధునిక టెక్నాలజీతో ఆధునీకరించి ప్రజలకు సకాలంలో మరింత నాణ్యమైన పాలను పంపిణీ చేసే దిశగా రూ.25 కోట్లతో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు సిద్ధమవుతోంది. నివేదిక ప్రాతిపదికగా క్షేత్ర స్థాయిలో సాధ్యాసాధ్యాల పరిశీలనకు విజయ డెయిరీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నిపుణుల బృందం త్వరలో ఈ మిల్క్‌షెడ్‌ను సందర్శించనున్నది. అనంతరం డీపీఆర్‌కు ఆమోదం లభించే అవకాశాలు మెండుగా ఉన్నట్టు తెలుస్తోంది. వరంగల్ మిల్క్‌షెడ్‌ను అభివృద్ధి చేయాలన్న వరంగల్ పాడిరైతుల అభ్యర్థనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో ఆ దిశగా అధికారులు చకచకా చర్యలు తీసుకుంటున్నారు.

ఆరు దశాబ్దాల చరిత్ర

విజయ డెయిరీ వరంగల్ పాల ఉత్పత్తి కేంద్రానికి ఆరు దశాబ్దాల అపూరూపమైన చరిత్ర ఉంది. ఉమ్మడి వరంగల్‌లో ఏర్పాటైన తొలి పాల ఉత్పత్తి కేంద్రం. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ సమీపంలో 5 ఎకరాల 25 గుంటల స్థలంలో 1968లో ఈ మిల్క్‌షెడ్ ఏర్పాటైంది. అప్పట్లో ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ ఈ మిల్క్‌షెడ్ ద్వారానే పాల సరఫరా జరిగేది. ఆ రోజుల్లో విజయ పాలు అంటే ఎంతో క్రేజ్ ఉండేది. 60 ఏళ్ల కిందట సాగునీటి సరఫరా లేక వ్యవసాయం భారమైన పరిస్థితుల నేపథ్యంలో పాడి పరిశ్రమను నమ్ముకున్న వేలాది మంది రైతులకు ఈకేంద్రం అండగా నిలిచింది. పెరిగిన పాల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని 1971లో గంటలకు ఆరువేల సీసాల్లో పాలు నింపగల బాట్లింగ్ ప్లాంట్‌ను నెలకొల్పారు. తదనంతర కాలంలో పాల సీసాలు పోయి పాలప్యాకెట్లు వచ్చాయి. దీనితో 1984లో ప్యాకెట్ల తయారీ యంత్రాలను నెలకొల్పారు. 2014 వరకు వరంగల్ మిల్క్ షెడ్ విజయవంతంగా నడిచింది. ఆ తర్వాత ఈ ప్లాంట్‌కు కష్టాలు మొదలయ్యాయి. ప్రభుత్వ ఉదాసీనత, పాతపడిన మిషన్లు, మార్కెట్‌లో ప్రైవేటు డెయిరీల పోటీతో నిలదొక్కుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత విజయ డెయిరీకి మంచి రోజులు వస్తాయని భావించినప్పటికీ ఆ కలలు కల్లలే అయ్యాయి. విజయ డెయిరీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డెయిరీలుగా విడిపోయాయి. కొన్ని ప్రైవేటు డెయిరీలు ఆంధ్రప్రదేశ్ విజయ డెయిరీపేరుతో నకిలీ పాలను విక్రయించడం మొదలు పెట్టడంతో ఆ ప్రభావం విజయ డెయరీ వరంగల్ పాల ఉత్పత్తి కేంద్రంపై కూడా పడింది. దీంతో ఈ కేంద్రంలో పాల ఉత్పత్తి 25వేల లీటర్ల నుంచి ప్రస్తుతం 12వేల లీటర్లకు పడిపోయింది. మిషన్లు పాతపడి పోవడంతో ఉత్పత్తి సామర్థ్యం తగ్గింది. తత్ఫలితంగా మార్కెట్‌లో పాల అమ్మకాల్లో వెనుకబడిపోయింది. ప్లాంట్ పరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వచ్చింది.

రూ.25 కోట్లతో విస్తరణ



మిల్క్‌షెడ్‌లోని పాల శీతలీకరణ కేంద్రం

ఈ పరిస్థితుల నేపథ్యంలో వరంగల్ మిల్క్‌షెడ్‌ను ఆధునీకరించాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. హనుమకొండ జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘాలు ఈ విషయాన్ని పలుసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాయి. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో విజయ కాకతీయ పాల రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇరుకు దేవేందర్ రావు నేతృత్వంలో పాడిరైతులు వరంగల్ మిల్క్‌షెడ్‌ను రూ.25కోట్లతో అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని నరేందర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సీఎం ఈ అభ్యర్థనను విజయ డెయిరీ ఎం.డి.కి పంపారు. స్పందించిన ఎం.డి. ఈ ప్రతిపాదనకు సంబంధించి డీపీఆర్‌ను తయారు చేసే క్రమంలో వరంగల్ మిల్క్‌షెడ్ డిప్యూటీ డైరెక్టర్ నుంచి సాధ్యాసాధ్యాల నివేదిక (ఫీజుబుల్ రిపోర్టు)ను కోరారు. డీడీ ఈ మేరకు పూర్తి వివరాలతో రిపోర్టును పంపారు. ప్రస్తుతం ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మిల్క్‌షెడ్‌ను విజయ డెయిరీ ఇంజనీరింగ్ విభాగం నిపుణుల బృందం క్షేత్ర స్థాయి సందర్శన అనంతరం దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నది. వరంగల్ మిల్క్‌షెడ్ విస్తరణకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్టు సమాచారం.

విస్తరణలో భాగంగా..

వరంగల్ మిల్క్‌షెడ్ ఆధునీకరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న పాత యంత్రాల స్థానే అత్యాధునిక సాంకేతికతో కూడిన మిషనరీని ఏర్పాటు చేస్తారు. రోజుకు లక్ష లీటర్ల మేరకు పాలను ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. దీని వల్ల ఉమ్మడి జిల్లాలో పాల సేకరణ పెరిగి తద్వారా సుమారు 25వేల మంది పాడి రైతులకు లబ్ధిచేకూరగలదని అంచనా వేస్తున్నారు. పాలతో పాటు వివిధ రకాల పాల ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. ఆ మేరకు మార్కెటింగ్ పెరుగుతుంది. మిల్క్‌షెడ్‌లో ప్రస్తుతం చాలినంత స్థలం అందుబాటులో ఉంది. విస్తరణలో భాగంగా కొత్త ప్లాంట్లను నెలకొల్పుతారు. కొత్త భవనాలు, షెడ్లను నిర్మిస్తారు. రైతుల నుంచి పాల సేకరణతో పాటు పాల ఉత్పత్తిలో రైతులకు మరిన్ని మెళకువలు నేర్పేందుకు, పాడి పశుపోషణకు కావలసిన దాణా, పాడి పరిశ్రమ అభివృద్ధి పథకంలో భాగంగా పాడి రైతులకు పాడి పశువుల పంపిణీ తదితర కార్యకలాపాలను కూడా ఈ షెడ్ ద్వారానే నిర్వహిస్తారు.

హోమిజీనైజర్‌కు మరమ్మతులు

వరంగల్ మిల్క్‌షెడ్‌లో ప్రస్తుతం చెడిపోయిన హోమిజీనైజర్ (పాలశుద్ధీకరణ యంత్రం)కు త్వరలోనే మరమ్మతులు చేయబోతున్నారు. పాలలోని వెన్నను విడగొట్టడం ద్వారా నాణ్యతను పెంచడంలో ఈ యంత్రం కీలకంగా పనిచేస్తుంది. ఈ యంత్రం అత్యంత ఖరీదైంది. కొద్దినెలలుగా ఈ యంత్రం పనిచేయకపోవడం వల్ల ఈ కేంద్రంలో పాలశుద్ధీకరణ, పాల ప్యాకింగ్ నిలిచిపోయింది. ఈ కేంద్రానికి వచ్చే పాలను ప్రతీరోజు హైదరాబాద్‌లోని విజయ డెయిరీ పాలశీతలీకరణ కేంద్రానికి పంపాల్సి వస్తోంది. దీని వల్ల రవాణాపరంగా ఖర్చు పెరగడమే కాకుండా ఇబ్బందులు కూడా కలుగుతున్నాయి. ఈ ప్రభావం పాల నాణ్యత, పంపిణీపై కూడా పడుతోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా మహబూబ్‌నగర్‌లోని పాలశీతలీకరణ కేంద్రం నుంచి పాలశుద్ధీకరణ యంత్రాన్ని తీసుకువచ్చినప్పటికీ అది కూడా పని చేయడం లేదు. దీనికి కూడా కొంత మరమ్మతు అవసరమైంది. అత్యంత విలువైన ఈ యంత్రం మరమ్మతుకు ఢిల్లీ, పూణె నుంచి టెక్నీషియన్లను రప్పిస్తున్నారు. త్వరలోనే మరమ్మతులు జరగనున్నాయి.

ఫీజుబులిటీ రిపోర్టు పంపించాం..



హనుమకొండలోని విజయ డెయిరీ వరంగల్ మిల్క్ షెడ్ ఆధునీకరణ కోసం ఫీజుబులిటీ రిపోర్టును పంపాం. ప్రస్తుత మిల్క్‌షెడ్ ఉత్పత్తి సామర్థ్యం, షెడ్‌లోని యంత్రాల పరిస్థితి, అందుబాటులో ఉన్న స్థలం, ఉత్పత్తి సామర్థ్యం, మార్కెటింగ్ గల అవకాశాలు తదితర అన్ని వివరాలతో నివేదికను అందచేశాం. విజయ డెయిరీ ఇంజనీరింగ్ విభాగం ఈ మేరకు డీపీఆర్‌ను సిద్ధం చేసింది. రూ.25కోట్ల అంచనా వ్యయంతో రోజుకు లక్ష లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా మిల్క్‌షెడ్ విస్తరణ జరగనున్నది. షెడ్ విస్తరణతో పాడి రైతులకు మిరంత లబ్ధి చేకూరనున్నది. మిల్క్‌షెడ్‌లోని పాలశుద్ధీకరణ యంత్రం (హోమిజోనైజర్)కు త్వరలో మరమ్మతులు జరగనున్నాయి. ఢిల్లీ, పూణె నుంచి టెక్నీషియన్లు రావలసి ఉన్నది. విజయ డెయిరీ పేరుతో మార్కెట్‌లోకి వస్తున్న నకిలీ బ్రాండ్ పాలను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

- డాక్టర్ శ్రవణ్ కుమార్, వరంగల్ మిల్క్‌షెడ్ డిప్యూటీ డైరెక్టర్

మండు టెండలో.. మంచి నేస్తాలు..



- ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ ప్రదాత తాటి ముంజలు
- కల్తీ లేకుండా లభించే పకృతి ఆహారం



వడ్డెపల్లి జంక్షన్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న తాటి ముంజలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి ప్రసాదించే ఔషధ గుణాలున్న ఆహార పదార్థాల్లో తాటి ముంజలు ముందు వరుసలో ఉంటాయి. మండుటెండల్లో ప్రజలకు మంచి నేస్తాలుగా చలువదనాన్ని అందిస్తుంటాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఇష్టంగా తీసుకునే ఈ తాటి ముంజలు ప్రస్తుతం విరివిగా లభిస్తున్నాయి. ఎలాంటి రసాయనాలు, కల్తీ లేకుండా.. నోట్లో వేసుకోగానే కరిగిపోయే గుజ్జు, కొబ్బరి నీటిని మరిపించే తీయదనాన్ని అందించే స్వచ్ఛమైన తాటిముంజలను తినేందుకు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అమితంగా ఇష్టపడతారు. వేసవి సెలవుల్లో పట్నం నుంచి పల్లెటూర్లకు వెళ్లే ప్రతీ ఒక్కరు వీటి రుచి చూడకుండా ఉండలేరు. పూర్వం రోజుల్లో గీత కార్మికులు ఊర్లలోని రైతులకు, ఆసాములకు ఉచితంగా ఈ తాటిముంజలను ఇచ్చేవారు. కానీ నేడు తాటి ముంజలను వారికి సమీపంలో ఉన్న పట్టణాలు, నగరాలకు తీసుకొచ్చి విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. తాటి ముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజ లవణాలను సమన్వయ పర్చడంలో కీలక భూమిక పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

తాటిముంజలతో ఎన్నో ప్రయోజనాలు..

వేసవి కాలంలో తాటి ముంజలను క్రమం తప్పకుండా తీసుకోవడం అధిక కొలెస్ట్రాల్‌ను నిరోధిస్తుంది. పోటాషియం సమృద్ధిగా ఉండటంతో రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులను దరిచేరకుండా నియంత్రిస్తుంది. ఇవి శరీరంలో హానికర వ్యర్థ పదార్థాలను తొలిగించడంతో పాటు పోషకాలు ఎక్కువగా ఉండే తాటి ముంజలు తినడం ద్వారా జీర్ణ సంబంధ సమస్యలు దరిచేరవు. ఆహారం సక్రమంగా జీర్ణమై గ్యాస్, కడుపులో మంట, ఉబ్బడం లాంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అదే విధంగా నీటి శాతం ఎక్కువగా ఉండే గాటి ముంజలు స్వీకరించడం ద్వారా వడదెబ్బను ఉపశమనం పొందడమే కాకుండా వీటిలో ఫైబర్, పొటాషియం, కాల్షియం, జింక్, ఐరన్, లాంటి విటమిన్లు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఎండలో వేడిమి తాపానికి వచ్చే వికారం, వాంతులను నివారిస్తూ, మానవ శరీరంలోని ఉష్ణోగ్రతలను తగ్గించి, డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. ఇన్ని రకాల పోషక విలువలు కలిగిన తాటి ముంజలను తినేందుకు నగర ప్రజలతో పాటు పల్లెటూరి వాసులు ఆసక్తి చూపుతున్నారు.

గీత కార్మికులకు ఉపాధిగా..

గీత కార్మిల కుల వృత్తి కల్లు గీయడం. నాడు పల్లెటూర్ల లోని రైతులు, వ్యవసాయదారులు, ఆసాములు పొద్దంత పనికి వెళ్లి సాయంత్రం వేళల్లో వారి పనులను ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో ఊరి లోని గౌడు వద్ద కల్లును తాగి సేద తీరేవారు. అలా వారు వాడిక పద్ధతిలో నిత్యం కల్లు తాగినందుకు ఏడాదికోసారి, లేదంటే పంట చేతికి వచ్చినప్పుడు గీత కార్మికులకు డబ్బు చెల్లించేవారు. అలాంటి రైతులు, ఆసాములకు గీత కార్మికుడు వేసవి కాలంలో లభించే తాటి ముంజలను ఉచితంగా ఇచ్చేవారు. కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో వాడిక పద్ధతి అంతగా లేదు. దీంతో గీతకార్మికులు తాటి ముంజలను సమీప పట్టణాలు, నగరాలకు తీసుకెళ్లి విక్రయిస్తూ కొంతమేర ఉపాధిని పొందుతున్నారు. పట్టణ, నగర వాసులు కూడా ప్రకృతిసిద్ధమైన, సీజనల్‌గా దొరికే ఈ తాటిముంజలను కొనేందుకు ఇష్టపడుతున్నారు.

గులాబీ పండుగకు..

- రజతోత్సవ సభకు ముస్తాబవుతున్న ఎల్కతుర్తి
- 27న సభ.. నిర్వహణకు 1500ఎకరాల భూసేకరణ
- ఉమ్మడి వరంగల్ నేతలకు సభ బాధ్యతలు
- శాటిలైట్ ద్వారా పనులు పర్యవేక్షిస్తున్న అధినేత కేసీఆర్



ఎల్కతుర్తిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : 'గులాబీ' పండుగకు ఎల్కతుర్తి ముస్తాబవుతోంది. బీఆర్‌ఎస్ 25వసంతాల వేడుకల నేపథ్యంలో ఈనెల 27న నిర్వహించే రజతోత్సవ సభకు పనులు చకచకా సాగుతున్నాయి. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలు, సూచనలతో సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఉమ్మడి వరంగల్ నేతలు ఎప్పటికప్పుడు సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. దీంతో మూడు జిల్లాలకు ముఖ ద్వారంగా ఉన్న ఎల్కతుర్తిలో సందడి వాతావరణం కనిపిస్తోంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాల సరిహద్దులోని అతి చిన్న మండల కేంద్రమైన ఎల్కతుర్తి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి జిల్లాల విభజనలో భాగంగా హనుమకొండ జిల్లాలో విలీనమైంది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు సెంటిమెంట్ జిల్లాలైన ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు సరిహద్దులో ఉన్న ఎల్కతుర్తిలో 25సంవత్సరాల గులాబీ పండుగను జరుపుకోవడానికి సిద్ధమైంది. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాలతో సభ నిర్వహణకు ఈనెల 2న అంకురార్పణ జరిగింది. నాటి నుంచి బీఆర్‌ఎస్‌నేతల రాకతో ఎల్కతుర్తికి కొత్తదనం సంతరించుకుంది.

500 ఎకరాల భూమి సేకరణ

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ, పార్కింగ్ కోసం ఎల్కతుర్తి, చింతలపల్లి గ్రామాలకు చెందిన రైతులు 1500 ఎకరాల భూములిచ్చేందుకు ముందుకొచ్చారు. సభ స్థలికి 500 మీటర్ల దూరంలో పార్కింగ్ స్థలాలను చదును చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రం నుంచి చింతలపల్లి గ్రామానికి వెళ్లే దారిలో 169 ఎకరాలను సభ నిర్వహణకు కేటాయించారు. సభాస్థలి ఇన్‌చార్జ్‌లుగా రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్ వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ మీదుగా వచ్చే వాహనాల పార్కింగ్‌కు సుర వైన్స్ పరిసర ప్రాంతంలో 550 ఎకరాలు, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి, సిద్దిపేట వైపు నుంచి వచ్చే వాహనాల కోసం ఎల్కతుర్తి నుంచి హస్నాబాద్ వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని 700ఎకరాలు, ధర్మసాగర్ మీదుగా ఎల్కతుర్తి వచ్చే దారిలో మరో 81 ఎకరాలను పార్కింగ్‌కు కేటాయించారు. వీటికి ఇన్‌చార్జ్‌లుగా ఎమ్మెల్సీలు తక్కళ్ళపెల్లి రవిందర్‌రావు, రాకేష్‌రెడ్డి, నిమ్మగడ్డ వెంకన్న వ్యవహరిస్తున్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రానికి మూడు వైపులా జాతీయ, రాష్ట్ర రహదారులు ఆనుకుని ఉండడంతో ట్రాఫిక్ జామ్ కావడానికి ఎలాంటి ఆస్కారం లేదంటున్నారు బీఆర్‌ఎస్ నాయకులు.

300ఎల్‌ఈడీ స్కీన్లు.. 400కేవీ విద్యుత్

సభా స్థలంతో పాటు వాహనాల పార్కింగ్ స్థలాలను కలుపుకుని 300వైర్‌లెస్ ఎల్‌ఈడీ స్కీన్‌లను ఏర్పాటు చేయనున్నారు. 400 కిలో వాట్స్ సామర్థ్యం గల జనరేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 50వేలకు పైగా వాహనాలు సభకు రానున్నట్లు అంచనా వేశారు. వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద సైతం ఎల్‌ఈడీ స్కీన్‌లతో పాటు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయనున్నారు. వాహనాల భద్రత కోసం విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు.

15 లక్షల మజ్జిగ, 15 లక్షల వాటర్ ప్యాకెట్లు

సభకు రాష్ట్ర వ్యాప్తంగా తరలిరానున్న ప్రజలను దృష్టిలో పెట్టుకుని సభ స్థలితోపాటు పార్కింగ్ స్థలాల్లో, రోడ్డుకు ఇరువైపులా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 15 లక్షల మజ్జిగ, 15 లక్షల వాటర్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు నాయకులు తెలిపారు. అలాగే సభ సమీపంలో తాత్కాలికంగా 20పడకలతో ఆస్పత్రి, ప్రధాన రహదారుల్లో నాలుగు వైపులా నాలుగు అంబులెన్స్‌లు, నాలుగు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయనున్నారు.

ప్రముఖల పర్యవేక్షణలో సభ

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ నిర్వహణ ఏర్పాట్లు ప్రముఖుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. నిత్యం హనుమకొండ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీష్‌కుమార్, రాష్ట్ర నాయకుడు బాలమల్లు పర్యవేక్షణలో శరవేగంగా పనులు కొనసాగుతున్నాయి. సభకు వచ్చే ప్రజలకు సభ స్థలంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వందలాది మంది కూలీలతో సభ స్థలాన్ని చదును చేయిస్తున్నారు.

శాటిలైట్ ద్వారా కేసీఆర్ పర్యవేక్షణ

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించే రజతోత్సవ సభ ఏర్పాట్లను బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ శాటిలైట్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. సభ స్థలంలో జరిగే పనులపై నాయకులకు సూచనలు చేస్తున్నారు. వీడియో కాల్ ద్వారా పరిసరాలను పరిశీలిస్తున్నారు. జరిగిన పనులు, చేపట్టాల్సిన పనులపై ఆరా తీస్తున్నారు. లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా సూచనలు చేస్తున్నారు.

ప్రజలను మోసగించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య

మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతిరాథోడ్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజలను మోసగించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్న విషయం మరో సారి రుజువైందని బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో రజతోత్సవ సభ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మార్పు తీసుకవస్తామని మోస పూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మార్పు తీసుకొచ్చారని మండిపడ్డారు. మార్పు అంటే విగ్రహాన్ని మార్చినంత సులువు కాదని ప్రజల జీవితాల్లో జరగాలన్నారు. అమలుకు నోచుకోని మోస పూరిత హామీలతో పేద, గిరిజన, దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 27న ఎల్కతుర్తి సభలో కేసీఆర్ ఏం ప్రసంగిస్తారోనని కొట్లాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. 14 ఏళ్ల పాటు తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి సకల జనుల మద్దతుతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బీఆర్‌ఎస్ శ్రేణులు కరుడు కట్టిన సైనికుల్లా పోరాడాలన్నారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత వాగ్ధానాలకు గురయ్యామని గుర్తించిన ప్రజలు తిరిగి కేసీఆర్ అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీష్‌కుమార్, వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, బీఆర్‌ఎస్ నాయకులు రాకేష్‌రెడ్డి, నరేందర్, భరత్‌కుమార్, నాగుర్ల వెంకన్న, బాలమల్లు, వాసుదేవరెడ్డి, పిట్టల మహేందర్, మేకల స్వప్న, కడారి రాజు, నగేష్, మహేందర్, మునిగడప శేషగిరి, రాజ్‌కుమార్, వీరలింగం, సాంబమూర్తి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినపెల్లి వినోద్‌కుమార్ కూడా సభ ఏర్పాట్లను పరిశీలించారు.

రైతన్నపై విత్తన భారం

- ఒక్కో ప్యాకెట్‌పై రూ.37 వరకు ధర పెంపు
- ఇప్పటికే దిగుబడి రాక.. గిట్టుబాటు లేక అవస్థలు
- ములుగు జిల్లాలో 20,740 ఎకరాల్లో పత్తి సాగు
- ఈ ఏడాది మరింత పెరుగనున్న సాగు విస్తీర్ణం

ములుగు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): తెల్ల బంగారం సాగు చేసే రైతులను విత్తన ధరలు భారంగా మారాయి. వానాకాలం సాగు సమయంలో పత్తి విత్తనాల రేట్లను ప్రభుత్వం పెంచటంతో విలవిలలాడిపోతున్నారు. పెట్టుబడి రాక, గిట్టుబాటు ధరల్లేక అప్పులతో సతమతమవుతున్న రైతులకు పెరిగిన పత్తి విత్తన ధరలు మరింత భారంగా మారనున్నాయి. ఆరేళ్లలో పత్తి విత్తనాల ధర రూ.191 పెరగడంతో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

పత్తి సాగుకే రైతులు మొగ్గు

ప్రతి ఏటా విత్తన ధరలు పెరగటంతో రైతుల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా ఏజెన్సీ జిల్లా అయినా ములుగులో 90శాతానికి పైగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలే ఉన్నాయి. ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలను ఇక్కడి రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో వరి పంట తర్వాత అత్యధికంగా పత్తి వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు. జిల్లాల్లో 2024-25లో 20,740 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, ఈ సీజన్‌లో 25 వేల ఎకరాలకు పైగా పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి ఏటా పత్తి సాగులో నష్టాలు వస్తున్నప్పటికీ రైతులు పత్తి వైపే మొగ్గు చూపుతున్నారు. గత సీజన్ ప్రారంభంలో వర్షాలు కురిసినా కాత, పూత దశలో చేరుకోగానే వర్షాలు మొఖం చాటేశాయి. దీంతో పంటలు దెబ్బతినడంతో సాధారణంగా ఎకరానికి 8- 10 క్వింటాళ్ల వరకు రావాల్సిన దిగుబడి సగం కూడా రాలేదని రైతులు చెబుతున్నారు.



ఏటేటా పెరుగుతున్న విత్తన ధరలు

ప్రతి ఏటా పెరుగుతున్న పత్తి విత్తనాల ధరలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జిల్లాలో రైతులు బీటీ -2 పత్తి విత్తనాలనే వినియోగిస్తున్నారు. 2019లో 475గ్రాముల బీటీ-2 పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ.710లు ఉండగా, 2020లో రూ.730, 2021లో రూ.767 వరకు పెరిగింది. 2024లో ప్యాకెట్ ధర రూ.864 ఉండగా, ప్రస్తుతం రూ.901కు చేరింది. ఈ సీజన్‌లో పత్తి ప్యాకెట్‌పై ప్రభుత్వం రూ.37 అదనంగా పెంచింది.

ప్రతి ఏటా పత్తి విత్తనాల ధరను ప్రభుత్వం పెంచుతుండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. సాధారణంగా ఎకరాకు ఒటిన్నర పత్తి ప్యాకెట్లు అవసరం ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలతో పత్తి మొక్కలు ఎదుగకపోవటం, సకాలంలో వర్షాలు లేకపోవటం వంటి కారణాలతో మరోసారి విత్తనాలను విత్తాల్సి వస్తోంది. దీంతో ఎకరాకు రెండు మూడు విత్తన ప్యాకెట్లు పడుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ లెక్కన జిల్లాలో 50వేల నుంచి 75 వేల ప్యాకెట్లు అవసరం.

ఒక్కోదానిపై రూ.37 అదనంగా ధర పెంచటం వల్ల రూ.18లక్షల నుంచి రూ.27.75 లక్షల వరకు అదనపు భారం రైతులపై పడుతోంది. . జూన్ మొదటి వారంలోనే విత్తనాలు వేస్తుండగా, అక్టోబరులో పత్తి పంట చేతికి వస్తుంది. అయితే.. గతంలో ఎకరాలకు 10 నుంచి 15 క్వింటాళ్ల దిగుమతి రాక, గత సీజన్‌లో 6నుంచి 8 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. ఎకరాకు రూ. 40వేల నుంచి రూ.60వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు ఈసారి క్వింటా పత్తికి గరిష్ఠంగా రూ. 7వేల దాటలేదు. దీంతో పెట్టుబడి రాక.. మార్కెట్‌లో గిట్టుబాటు లేక నష్టాల్లో ఉన్న తమకు విత్తనలపై ధరల పెరుగుదల మరింత భారంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆరేళ్లలో పత్తి విత్తనాల ధరలు

సంవత్సరం	పత్తి ప్యాకెట్ ధర
2019	రూ.710
2020	రూ.730
2021	రూ.767
2022	రూ.810
2023	రూ.853
2024	రూ.864
2025	రూ.901

పత్తి సాగు భారంగా మారింది..



ఏటేటా పెరుగుతున్న పత్తి విత్తనాల ధరలతో సాగు భారంగా మారింది. గత ఏడాది వర్షాలు లేక రెండు, మూడుసార్లు విత్తనాలు పెట్టాల్సి వచ్చింది. దీంతో ఎకరాకు మూడు ప్యాకెట్లు విత్తనాలు పెట్టాల్సి వస్తోంది. మొలవకపోతే మరింత నష్టం వస్తోంది. పెరిగిన విత్తనాల ధరలు, కూలిరేట్లను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బోనస్‌తో కలిపి పత్తి క్వింటాల్‌కు ధర రూ.10 వేలు వరకు చెల్లించాలి.

ఎడ్ల జలంధర్‌రెడ్డి, నార్లాపూర్, మండలం తాడ్వాయి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

'భూభారతి'పై అవగాహన కలిగి ఉండాలి

మండల స్థాయి నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ టీఎస్. దివాకర అన్నారు. మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల సమీక్షలో ఆయన మాట్లాడారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించిందన్నారు. భూభారతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈనెల 17 నుంచి జిల్లాలోని ప్రతీ మండలంలో భూభారతిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు. తహసీల్ కార్యాలయంలో భూభారతిపై ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజల కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి చట్టం నిబంధనలు, ప్రయోజనాలు సులభంగా అర్థమయ్యేలా అధికారులు వివరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అక్రమాలకు పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు భూభారతి చట్టం విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



శిక్షణ శిబిరంలో జ్యూట్ బ్యాగులను పరిశీలిస్తున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో జరుగుతున్న జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐ, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఎస్‌బీఐ-ఆర్ఎస్ఈటీఐ) సహకారంతో మహిళలకు శిక్షణ అందించడం హర్షణీయమన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. బ్యాంకులో ముద్ర వంటి రుణాలు పొంది వ్యాపార అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, దేవాలయ కమిటీ సభ్యులు బచ్చు సతీష్, చిందుకూరి వెంకటరావు, ట్రైనర్ నాయుడు, పరికి కిషోర్, బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, ఖాజా పాషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మంగపేట (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు బుధవారం విస్తృతంగా పర్యటించారు. చెరుపల్లిలో మాజీ సర్పంచ్ రామచందర్‌రావు మాతృమూర్తి అనసూయాదేవి ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన జబ్బోనిగూడెంకు చెందిన నారాయణ, మల్లూరుమొట్లగూడెంకు చెందిన యాలం నర్సింహారావు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్‌రావు, మల్లూరు గుట్ట మాజీ చైర్మన్లు ఎన్ ముకుందం, పూజారి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు చిలుకమర్రి రాజేందర్, మలికంటి శంకర్, కె. రామ్మూర్తి, నర్సింహులు, ఖాజాపాషా తదితరులు ఉన్నారు.

నిబంధనల మేరకే తునికాకు సేకరణ

ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : అటవీ శాఖాధికారులు గుర్తించిన ప్రాంతాల్లోనే తునికాకు సేకరణను ప్రభుత్వం నిబంధనల మేరకు చేపడతామని దక్షిణ విభాగపు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ అన్నారు. బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అధికారిక గుర్తింపు పొందిన కల్లాల్లో మాత్ర మే తునికాకు సేకరణ జరపాలని, కల్లదారుల వివరాలు, ఆకు సేకరించిన కూలీల ఆధార్, బ్యాంక్ అకౌంట్ల వివరాలను అటవీ శాఖాధికారులకు అందజేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి తునికాకు కల్లాల వద్దకు తెస్తే కల్లాల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. తునికాకు సేకరణ ఇతర విషయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. మూగజీవాలను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం

సీడీపీవో ముత్తమ్మ

వాజేడు, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సీడీపీవో ముత్తమ్మ అన్నారు. బుధవారం మండలంలోని మురుమూరులోని మూడు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని లబ్ధిదారులకు పోషకాహార లోపం తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంజమ్మ, బీసీ కో-ఆర్డినేటర్ విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



హోమంలో పాల్గొన్న ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి

మల్హర్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాపురం గ్రామంలో నాలుగు రోజులుగా బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా సాగుతోంది. బుధవారం గ్రామంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ బొడ్రాయిని ప్రతిష్ఠించారు. అలాగే చండీహోమం, అభిషేకం, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కె.ఎస్.ఎన్.మూర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మద్దిమడుగు అడవుల్లో పులి!

మహాముత్తారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్తంభంపల్లి(పీకే) మద్దిమడుగు గొత్తికోయగూడెం గ్రామాల పరిధి అడవి ప్రాంతంలోని దూకుడువాగు వద్ద పులి పాదముద్రలను గ్రామస్థులు మంగళవారం సాయంత్రం గుర్తించారు. అనంతరం దూదెకులపల్లి రేంజి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. బుధవారం అడవిలో అన్వేషించిన అధికారులు అవి పులి పాదముద్రలే అని తేల్చారు. ఈ విషయంలో దూదెకులపల్లి రేంజర్ రామ్మూర్తిని సంప్రదించగా పులి సంచరించిన విషయం నిజమేనన్నారు. పాదముద్రలను పరిశీలిస్తే మూడు రోజుల క్రితం సంచరించినట్లు తెలిసిందని అన్నారు. పులి స్తంభంపల్లి(పీకే), మద్దిమడుగు గ్రామాల అడవుల నుంచి మేడారం మీదుగా ములుగు జిల్లాలో వెళ్లిందని తెలిపారు. పులి దూదెలపల్లి రేంజి అడవుల్లో ఎవరూ వెళ్లొద్దని సూచించారు. డిప్యూటీ రేంజర్ సితరాంనాయక్, అధికారులు రమేష్, అనిల్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన భూ నిర్వాసితులు

కాటారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన గారెపల్లి నూతన రిజర్వాయర్ భూనిర్వాసిత రైతులు కొందరు కలెక్టర్ రాహుల్‌శర్మను బుధవారం కలిశారు.కలెక్టరేట్‌లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఇరిగేషన్, ఎస్‌డీసీ అధికారుల సమ క్షంలో కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమకు పరిహారం అందని విషయాన్ని వివరించారు. దశాబ్దన్నరగా తమకు పరిహారం రాలేదన్నారు. ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్ట్ నిర్వాహకులు పనులు చేయడానికి వస్తున్నారని, తమకు పరిహారం డబ్బులు అందిన తర్వాతే పనులు చేయాలని కోరారు. ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్ కింద తీసుకున్న భూములన్నింటికీ పరిహారం వచ్చిందని, తమ శాఖ పేరిట రికార్డుల్లోనూ నమోదైందని వివరించారు. రాజేందర్, వెంకటస్వామి, సతీష్, సురేష్, సమ్మక్క, సంతోష్, రాజక్క, స్వరూప, శశికుమార్ కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

చిన్నారి కుటుంబానికి మధు పరామర్శ



బోడ మమత, నరేష్ దంపతులను పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధన్వాడలో ఇటీవల నీళ్లనుకుని టర్పంటైల్ తాగి మృతిచెందిన బోడ సుహాన్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులైన మాజీ ఎంపీటీసీ బోడ మమత, నరేష్ దంపతులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బీఆర్ఎస్ జిల్లా నేత జక్కు రాకేష్, నాయకులు జక్కు మొగిలి, శ్రావణ్, సదువలి, వంశీ తదితరులు ఉన్నారు.

నైన్‌పాకలో..

చిట్యాల (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన కంచర్ల పెద్ద మల్లయ్య, నల్లబెల్లి మల్లక్క ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ నాయకులు యాదండ్ల గట్టయ్య, గోపి, బాలరాజు, రఘురాం, తొట్ల రవి, సందాన్, సాంబయ్య, యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండు నగేష్ ఉన్నారు.



నైన్‌పాకలో మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

సన్నబియ్యం పంపిణీపై అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిపారనే అసత్యప్రచారాన్ని నమ్మొద్దని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో బుధవారం నిర్వహించిన సమావేశంలో రేషన్‌కార్డుల విచారణ, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిపినట్లు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 88.21 శాతం బియ్యం పంపిణీ జరిగిందని, 17వ తేదీ వరకు గడువు పెంచినట్లు తెలిపారు. మీ-సేవా కేంద్రాలు, ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్‌వో శ్రీనాథ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బియ్యం సరఫరా అవాస్తవం

సివిల్ సప్లై జిల్లా అధికారి సయ్యద్ షాఫైజల్ హుస్సేన్

ములుగు కలెక్టరేట్ (ఆంధ్రజ్యోతి): రేషన్‌షాపుల్లో సన్నబియ్యంలో ప్లాస్టిక్ బిల్లింగ్ ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షాఫైజల్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలలో పేర్కొన్నారు. ప్రజలను ఆందోళనకు గురిచేయాలనే దురుద్ధేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. సన్నబియ్యం పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈదురుగాలులు.. వడగళ్ల వర్షం

(5వ పేజీ తరువాయి)

నేలకొరిగి తీవ్రనష్టాన్ని మిగిల్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

నేల వాలిన వరి పంట

కాటారం (ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం రాత్రి గాలిదుమారం తీవ్రంగా వీయడంతో కోతకు వచ్చిన వరి పొలాలు నేలవాలాయి. రేగులగూడెం, దేవరాంపల్లి, గోపాల్‌పూర్, శంకరంపల్లి, ధన్వాడ, గంగారం తదితర గ్రామాల పరిధిలో ఈ నష్టం వాటిల్లింది. గాలి దుమారంతో పలు చోట్ల కొంతసేపు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. పంట చేతికందే సమయంలో ఇలా గాలి దుమారం, అకాల వర్షాలు వస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో..

రేగొండ (ఆంధ్రజ్యోతి): రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల వ్యాప్తంగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులతో కురిసిన వర్షానికి చేతికొచ్చిన పంటలు నేలపాలయ్యాయి. అక్కడక్కడా రోడ్ల వెంట చెట్లు కూలిపోయాయి. మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొక్కజొన్న 420 ఎకరాలు, వరి పంట 550 ఎకరాలు నష్టం జరిగినట్లు అంచనా. క్లస్టర్లలో పంటలు పరిశీలించిన వారిలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, మాళవిక, నాగరాజ్, ప్రవీణ్, ప్రవళిక ఉన్నారు.

మల్హర్ మండలంలో...

మల్హర్ (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్లతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి వర్షం కురిసింది. ఈదురు గాలులతో పాటు కురిసిన వర్షం వల్ల పొలాల్లో వరి ధాన్యం నేల రాలింది. అలాగే మామిడి కాయలు ఈదురు గాలులకు రాలిపోయాయి.

నా చావుకు వారే కారణం

- సెల్‌ఫోన్‌లో వాయిస్ రికార్డు చేసి ఆత్మహత్య
- కాటాపూర్‌లో ఘటన

తాడ్వాయి, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కాటాపూర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని కంపెల్లి దేవేందర్ హైదరాబాద్‌లోని చిలుకానగర్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ నాలుగేళ్లగా నివాసం ఉంటున్నారు. మంగళవారం గ్రామానికి వచ్చిన దేవేందర్ సర్కస్ చూసి రాత్రి 10:30 గంటలకు ఇంటికి వచ్చాడు. తల్లి కన్నమ్మ గదిలోకి వెళ్లేసరికి దేవేందర్ ఉరివేసుకుని ఉండడాన్ని చూసి కేకలు వేసింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తన చావుకు వెంకటాపూర్ మండలానికి చెందిన రామెల్ల ప్రశాంత్, రామెల్ల నర్సయ్య అని దేవేందర్ సెల్‌ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. విచారణలో ప్రశాంత్, నర్సయ్య వద్ద నుంచి దేవేందర్ కొన్ని వ్యవసాయ పనిముట్లు తీసుకొన్నాడని, వాటికి సంబంధించిన డబ్బులు చెల్లించలేదనే విషయం తెలిసిందని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రశాంత్, నర్సయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడు దేవేందర్‌కు భార్య జ్యోతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

మహాముత్తారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులగూడెం, స్తంభంపల్లి(పీకే), బోర్లగూడెం గ్రామాలలో కాటారం ఎక్సైజ్ శాఖ, జిల్లా టాస్క్ ఫోర్సు అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. 20 లీటర్ల నాటుసారా, 30 కేజీల చక్కెరను స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. 11 వందల లీటర్ల గుడుంబా తయారీ కోసం ఉపయోగించే పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఆ శాఖ సీఐ రాజాసమ్మయ్య, కాటారం ఎస్సై కిష్టయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన

- ఘనంగా ధ్వజస్తంభ, యంత్ర, విగ్రహ, ప్రాణ ప్రతిష్ఠ
- ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. వరంగల్ భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు శేషు, మల్ల రామకృష్ణ శర్మలతో పాటు మరో తొమ్మిది మంది వేదపండితులు, ప్రధాన అర్చకుల వేదమంత్రాల నడుమ ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం అలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం 11.08 గంటలకు వేదపండితులు యంత్ర ప్రతిష్ఠ, అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, దృష్టి కుంభం, బలిదానం, హోమంతో తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పతో పాటు గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివ, విష్ణు, మాలికాపు రత్తమ్మ, నాగరాజు విగ్రహాలకు కూడా ప్రత్యేక పూజలు చేశారు. వేర్వేరుగా ఏర్పాటు చేసిన ఆలయాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించారు. సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామివారికి మహా పడిపూజ కనులపండువగా జరిగింది. భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. ఏటూరునాగారం చుట్టుపక్కల గ్రామాల నుంచి, ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలో భక్తుల శరణు ఘోషతో ఆలయమంతా మారుమోగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గౌరీ శంకర్, కమిటీ సభ్యులు, ఇతర ఆలయాల కమిటీ చైర్మన్లు, సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అలాగే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు, ములుగు జడ్పీ మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి దంపతులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర, మంత్రి సీతక్క తనయుడు కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్యతో పాటు వివిధ పార్టీల ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ భద్రతా చర్యలు చేపట్టారు. అయ్యప్ప గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన భక్తులు

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి సూర్య

మంగపేట, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్య అన్నారు. బుధవారం మండలంలోని కమలాపురం, గంపోనిగూడెం, మంగపేట, బోరునర్సాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, మల్లూరు, మల్లూరుమొట్లగూడెం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను సూర్య పరామర్శించారు. మల్లూరులో కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుత పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఆ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించడంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ సురేందర్‌బాబు, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎం సుమన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పచ్చ శేషగిరిరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వైకుంఠం, ఆత్మ మాజీ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి టీ భగవాన్‌రెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, మేడారం ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.